స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

నంపుటి 15 • నంచిక 275 • * బుధవారం హైదరాబాద్ 24-10-62 * • 4 పేజీలు 7 నయాపైసలు

అస్సాం ప్రజల ప్రత్యేక బాధ్యత

ముఖ్యమంత్రి చాలిహా విజ్ఞప్తి

షిల్లాంగ్, అక్టోబర్: చైనా దురాక్రమణ దృష్ట్యా సరిహద్దు రాష్ట్రమైన అస్సాం ప్రజల బాధ్యత అధికమని ఈ రాష్ట్ర ప్రజలు అధిక ధైర్య విశ్వాసాలతో పరిస్థితుల ఎదుర్కొనవాలని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా కోరారు. ఈ క్లిష్ట సమయంలో అన్ని వివాదాలను అభిప్రాయ భేదాలను కట్టిపెట్టాలని ఆరోగ్యకర వాతావరణాన్ని కల్పించే దేశ ప్రయోజనాలకు అనుగుణమైన రీతిగా వ్యవహరించాలని వీరు అభ్యర్థించారు. ముఖ్యంగా కొండ ప్రాంతాల నాయకుల సామరస్య వైఖరులకై అపీల్ చేశారు.

ఫోను చేయండి 72951

దీపావళి పండుగకు

మీకువలయు ప్రఖ్యాతిచెందిన కంపెనీల ఎలక్ట్రిక్ వస్తువులను కంపెనీ ధరలకే మావద్ద నుంచి పొందండి.

స్వాన్ ఏజన్సీస్

డీలర్స్: ఫిలిప్స్, టిసాం, జేసీ, సీమన్స్, మాస్టా, బలుబలు ఫ్లోరసన్ ట్యూబులు,

6549, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

నేపా ప్రాంతంలో చైనీస్ దళాలు 8 మైళ్లు లోనికి రాక

మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ హైదరాబాద్‌కు నిన్న వచ్చి నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

భారత సైనికులు తీవ్రంగా ఎదురుదెబ్బ కొడ్తున్నవైనం

లడక్ ప్రాంతంలోగూడా భారీగా చైనాసైన్యాన్ని సమీకరిస్తున్న వర్తమానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

నేపా సరిహద్దు ప్రాంతంలో దక్షిణాభిముఖంగా చైనా సైనికులు మరింత ముందుకు చొచ్చుకొని వచ్చారు. మక్‌మహోన్ రేఖకు పదహారు, పదిహేడు మైళ్ళ దూరములో గల తావాంగ్ పట్టణాన్ని వీరుఆక్రమణకు సంకల్పిస్తున్నటుల భావింపబడుతున్నది. తవాంగ్ 10 వేల అడుగుల ఎత్తున ఉన్నది. మైదాన ప్రాంతాల నుండి జీపులు వెళ్ళగల రోడ్లు దీనికి కలవు.

ఇప్పుడు చైనా దళాలు మక్‌మహోన్ రేఖకు దక్షిణంగా 3 మైళ్ళ లోపు అనగా నామ్‌చా చు నదిని దాటి 5 మైళ్లు ముందుకు వచ్చాయి.

చైనా దళాలు నేపా సరిహద్దు ప్రాంతంలో ఖంతెమానేకు తూర్పున గల బమ్లా సమీపంలోని భారత స్థావరాలపై దాడుల ప్రారంభించాయి. ఈ ప్రదేశం తవాంగ్ పట్టణానికి సమీపంలోనిది. కావున తవాంగ్‌కు స్వీకారం హెచ్చుతున్నది. ఖంతిమానెలుంపు రంగంలో చైనా సేనలు లోత్రెన్‌ఘాంగ్, తెమిఘాంగ్‌లకు చేరుకున్నవి. వీనికి పశ్చిమానగల కొన్ని కేంద్రాలలో పోరాటం ముమ్మరంగా సాగుతున్నది. తెమిఘాంగ్ అంతమాకెకు పదెనిమిది మైళ్ళు దక్షిణాన ఉన్నది. లోత్రెన్ ఘాంగ్ తెమిఘాంగ్‌కు కొద్ది ఉత్తరాన కలదు.

లాంగ్జులో ఇంకా మరికొన్ని చైనీస్ దళాలు సమీకరించబడుతున్నవి.

నేపాలోనికి 'లోహిత్ డివిజన్‌లో కిబుటుకు అభిముఖంగా చైనీస్ దళాలు కేంద్రీకరింపబడుతున్నవి. కిబుటు బర్మా సరిహద్దుకు పశ్చిమాన పదిహేను మైళ్ల దూరంలో కలదు.

లడక్‌లో పరిస్థితిలో మార్పేమీ లేదు. ఇచ్చట భారత సైనికులు చైనీయుల దాడిని సమర్థంగా ఎదుర్కొంటున్నారు. గాల్వన్ లోయలోని స్థావరాలతో ప్రస్తుతం సంబంధాలు లేవు. దౌలత్‌బేగ్ ఓల్డిశాఖ భారత సైనికుల చేతుల్లోనే ఉన్నది.

లడక్‌లోని భారత స్థావరాల వైపు పర్వతమార్గాలనుండి చైనావైపై వ్యాలు చాలా వస్తున్నాయని, తురంగములో భారత భూభాగంపై చైనీయులు ఏర్పరచుకున్న స్థావరాలకు చాలా శకటాలలో ఆయుధ సామగ్రి, సైనికులు చేరవేయబడుతున్నారని తెలుస్తున్నది.

నవచైనా వార్తా సంస్థ కథనం

ఇండియా-చైనా సరిహద్దులోని చైనా దళాలు పశ్చిమ ఈశాన్య విభాగములందు మరికొన్ని భారతీయస్థావరాల ఆక్రమించుకున్నటుల నవచైనా వార్తా సంస్థ తెలుపుతున్నది. ఈశాన్య సరిహద్దులో నియాలిక్ కుంగ్. పాంగ్ కమమ, టాచాంగ్ కమమ, చుకుమ్ ప్రాంతములందు చైనా సైనికులు భారత దళాలను సమీపించి ఈ ప్రదేశాల ఆక్రమించారని, లడక్ ప్రాంతములోచిప్ చాప్‌లోయ ఉత్తర దక్షిణాలలోను, గాల్వన్ లోయలలోను భారత సైనికుల దాడుల తిరుగగొట్టి చాదావు పది భారత స్థావరాల ఆక్రమించుకున్నారని ఈ సంస్థ పేర్కొంటున్నది.

మక్‌మహోన్ రేఖకు కట్టుబడి ఉండం

చైనా రక్షణ మంత్రాంగ ప్రకటన

హాంకాంగ్, అక్టోబర్ 28

కియా - చైనాసరిహద్దు — ప్ర విభాగంలో అక్రమమైన మక్‌మహోన్ రేఖను తమ సైనికులు, అంటిపెట్టుకొని ఉండవలసిన అవసరంలేదని చైనా ప్రభుత్వం అన్నటుల నవచైనావార్తా సంస్థ ప్రకటించింది.

మక్‌మహోన్ రేఖను చెప్పుకుంటున్న సరిహద్దును భారత సైన్యాలే దాటి ముందుకు వచ్చి చైనా విశాల భూభాగాల ఆక్రమించాయని, చైనా సరిహద్దు సైనికులపై పెద్ద పెట్టున దాడిని ప్రారంభించాయని, భారత ప్రభుత్వమే ఈ రేఖను ఉల్లంఘించిన తర్వాత దానికి తామెట్లా కట్టుబడి ఉంటామని చైనా రక్షణ మంత్రాంగం అన్నటుల ఈ వార్తా సంస్థ తెలుపుతున్నది. సింకియాంగ్ మరియు టిబెట్ భూభాగాలలో భారత సైనికులు ఏర్పరచుకున్న కొన్ని స్థావరాలను తమ బలాలు నిర్మూలించ గలిగాయని ఇంకా కొన్ని ప్రదేశాలలో భారతీయదళాలు ఉన్నాయని తూర్పువిభాగం వేపాలో కెచిలాంగ్ నది మరియు తెచుసన్ ప్రాంతంలో భారత సైన్యాలు ప్రవేశించి తీవ్రమైన దాడుల జరిపాయని పాలాంగ్‌కమ, మపాంగ్ కనుమల వద్ద ఇంకా పోరాటం కొనసాగుతున్నదని, భారత దళాల దాడుల నిరోధించడానికై కెచిలాంగ్ నది ప్రాంతమునుండి యింగ్‌పు ప్రాంతానికి చైనా సైనికులు పురోగమించారని ఈవార్తాసంస్థసూచిస్తున్నది.

ఇది అప్రకటిత యుద్ధమే

లండన్, అక్టో 28

కమ్యూనిస్టు చైనాతో పర్వడిన వివాదంలో భారత దేశం పశ్చిమ రాజ్యాల సైనిక సహాయాన్ని కోరబోదని, తనకు అవసరమైన సైనిక సామగ్రిని మాత్రము కొనుక్కోగలదని ప్రధాని నెహ్రూ తెలిపారు.

నిన్న బి.బి.సి. టెలివిజన్ ఇంటర్వ్యూలో భారత ఉత్తర సరిహద్దు పోరాటం ఉభయదేశాలమధ్య యుద్ధముగా ప్రకటింపబడకపోయినాదాలా తీవ్రమైనదని తెలిపారు.

రక్షణ మంత్రి కృష్ణమీనన్ గూడా ఈ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సరిహద్దులో చైనా చర్య భారతదేశంపై నిస్సందేహముగా దురాక్రమణేనని అన్నారు.

రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ

ప్రభుత్వానికండగా నుండుటకు శపథం

న్యూఢిల్లీ, అక్టో 28

జాతికి విపత్కరమైనట్టి యీసమయంలో రెవల్యూషనరీసోషలిస్టుపార్టీ ప్రభుత్వానికండగా నుండగలదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ త్రిభిడ్ కుమార్ చౌదరి ఎం. పి. నిన్న ఇచట శపథం చేశారు.

దేశస్వాతంత్ర్యమును పరిరక్షించుకొనుటకు, సరిహద్దుల రక్షణకు రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ జాతీయ సమైక్యతను సాధించుటకు కృషిచేస్తుందని ఒక పత్రికా ప్రకటనలో ఆయన తెలిపాడు.

అలహాబాద్ విద్యార్థుల తీర్మానం

అలహాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థులు నిన్న వొక తీర్మానము ద్వారా సరిహద్దు రక్షణలో ప్రభుత్వానికండగా నుంటామని హామీ యిచ్చారు. దేశమందలి విద్యార్థులందరు కొన ప్రాణమున్నంతవరకు చైనీయుల నుండి దేశాన్ని రక్షించుటలో ప్రభుత్వానికి తోడ్పడతారని తీర్మానంలో వుంది.

చైనా దృష్టిలో సరిహద్దుల స్థిరత్వం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

మక్‌మహోన్ రేఖకు తాము కట్టుబడి ఉండేదిలేదని చైనా చేసిన తెగదరింపు పై ఇక్కడ అధికార వర్గాలు ఎట్టి ఆశ్చర్యాన్ని ప్రకటించలేదు.

చైనాకు సాంప్రదాయకమైన సరిహద్దుల గౌరవించే అలవాటు ఎప్పుడూ లేదని అది పొరుగు దేశాలతో ఎట్టి ఒడంబడికలు ఒప్పందాలు చేసుకున్నా వాని శాలపరిమితి చైనా ఆ ప్రాంతాల కబళించడానికి తగు బలాన్ని పూరించుకొనేవరకేనని దాని గత చరిత్ర ప్రస్ఫుటన ఋజువు చేస్తున్నదని వీరన్నారు. ఏ అంతర్జాతీయ సరిహద్దులైనా చైనా దృష్టిలో స్థిరమైనవి కావు. బలాబలాల అనుసరించి పదామారుతుంటేడే; చలనాత్మకమైనవే.

క్యూబాలో సైనిక సమీకరణ

కీవెస్టు, ఫ్లారిడా అక్టోబర్ 28

క్యూబా సైనికులసమీకరణ జరుగుచున్నట్లు నేడు హవానా రేడియో ప్రకటించింది.

క్యూబాకు వ్యతిరేకంగా ఆయుధ ముట్టడి జరుపాలని ప్రెసిడెంట్ కెన్నెడి ప్రకటించిన తర్వాత సైనిక సమీకరణకు చర్య తీసుకోబడిందని, కొన్ని గంటలలో వేలకొలది మంది సమీకరించబడ్డారని, సమీకరణకు పర్యవేక్షణ ఫిడెల్ కాస్ట్రో ఉత్తర్వు చేశాడని రేడియో వెల్లడించింది.

"మా పాయుధదళాలు యుద్ధమునకు సంసిద్ధమయ్యాయి" అని రేడియో తెలిపింది.

సరిహద్దుపోరాటంపై బ్రిటన్ ఆసక్తి

లండన్, అక్టో 28

ఇండియా-చైనా సరిహద్దు పోరాటంపై బ్రిటన్ భారత్వాలు పర్నిహిత సంబంధాల కల్గిఉన్నాయని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తాజా పరిణామాలను బ్రిటన్ ప్రభుత్వం తెలుసుకుంటున్నదని కామన్ వెల్తు మరియు విదేశాల కార్యదర్శి డంకన్ సాండ్స్ తెలిపారు.

దురాక్రమణను అనుమతిస్తే భవిష్యత్తు అంధకారమే

దేశ సరిహద్దుల రక్షణ కోల్పోయిన ప్రాంతాల రాబట్టుకోవడమే నేటికర్తవ్యమని రాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

లడక్, ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో పెద్దపెట్టున చైనీయులు దాడులు ప్రారంభించడం దురదృష్టకరం. మనరక్షణశ్రేణులను పటిష్టం చేయడం, కోల్పోయిన మన ప్రాంతాన్ని రాబట్టుకోవడం తప్ప గత్యంతరం లేదు. ఈ క్లిష్టసమయంలో మనప్రజలందరూ ఐకమత్యంగా వ్యవహరించాలి. ఏదేశమైనా వచ్చి దురాక్రమణ జరుపడానికి అనుమతిస్తే ప్రపంచ భవిష్యత్తు అంధకార బంధురంలో మునిగిపోతుంది అని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు పేర్కొన్నారు.

నేడు రాష్ట్రపతి భవనంలో గవర్నర్ల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ విశ్వాసం, అణుకువ, ఐకమత్యం శక్తి, నిస్వార్థ సేవ, మన దేశములోని సమస్యలకు, విదేశసమస్యలకు పరిష్కార మార్గాలు కాగలవన్నారు. నేడు ప్రారంభమైన గవర్నర్ల సమావేశము రేపుగూడా కొనసాగుతుంది.

రాష్ట్రపతి తమ ప్రసంగంలో ఇంకా ఇలా తెలిపారు.

ఇరుగు పొరుగు వారితో మన సంబంధాలు ఆందోళనకు కారణమౌతున్నాయి. వారితో అత్యంత స్నేహ సంబంధాలు పెంపొందించుకోడానికి మనం కృషిచేస్తున్నా వారికి మనపట్ల శంకలు, సందేహాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. చైనాతో మనకు 2,000 సంవత్సరాలనుంచి మైత్రి వున్నది. రెండువేల మైళ్ళ సరిహద్దు యిదివరకు విజ్ఞాన వేత్తలు, యాత్రికులు, వర్తకుల రాకపోకలకు వుపయోగపడింది. ఈనాడు దురదృష్ట వశాత్తు ఆ సరిహద్దు సైనిక సంఘర్షణకు వినియోగమైనది. లడక్, ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో చైనా దురాక్రమణను గురించి మనకు విషాదం వచ్చింది.

చైనావారు ఆ ప్రాంతాలు తమవే అంటున్నారు. లడక్ ప్రాంతంలో ఉద్రిక్తతను తొలగించడానికి సంభాషణలు జరుపుదామని మనం ప్రతిపాదించగా వారు తూర్పు ప్రాంతంలోకి చొచ్చుకువచ్చారు. అక్కడి సంఘర్షణల ఫలితంగా యిరువైపుల ప్రాణనష్టాలు జరుగుతున్నవి. సంవత్సరింపుల ప్రతిపాదన మూలకునెట్టి రాజీ పద్ధతిని తిరస్కరించింది.

దేశంలో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా, మనం యిదివరలో కన్న యిప్పుడే శీఘ్రకరణ శుద్ధితో పనిచేయవలసివుంది. మన భవిష్యత్తు మనచేతిలోనేవుంది. వ్యక్తిగత ప్రయోజనాలనూ, లేదా వర్గ ప్రయోజనాలనూ ప్రక్కకు నెట్టి మొత్తంమీద దేశపు ఆర్థిక శ్రేయస్సాధనకూ, పటిష్టతకూ, ఉమ్మడిగా అందరమూ కృషిచేయాలి. ఉత్పత్తిని పెంపొందించడానికీ, జాతీయాన్ని మెరుగు పరచడానికీ మనంకాయకష్టులపాటు పడాలి.

అంతర్జాతీయ వ్యవహారాలను గురించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తారు. గత సంవత్సరంలో ప్రపంచ శాంతి సాధన రంగంలో కొంతమేలు, కొంత కీడూ జరిగింది. బలప్రయోగానికి దిగకుండా, శాంతియుత పద్ధతులలో సమస్యల పరిష్కారానికి కృషి జరిగితే, ప్రపంచశాంతి సాధన కృషిలో ఒక ముందడుగు వేసినట్లే.

ప్రపంచ రాజకీయ రంగంలో కొన్ని ఆశాకిరణాలు కనిపిస్తున్నప్పటికీ ప్రచ్ఛన్న యుద్ధంకొనసాగుతూనేవుంది ప్రతివ్యక్తిలోనూ మంచి చెడ్డలను గురించిన సంఘర్షణ వుండనేవుంది. అర్హరత్వం, మూఢవిశ్వాసాలను పోత్సహించే శక్తులే విజృంభిస్తున్నాయి. ఐక్యత, జాగరీకతల పరిరక్షణకుకృషి చేసే శక్తులను ముందుకువెళ్ళనీయడం లేదు. ప్రమాదం, విధ్వంసక శక్తుల ప్రభావం ఎక్కువవుతున్నకొలదీ, వాటిని నిరోధించడానికి మనశక్తి సన్నగిలి పోతున్నది. మన సృజనాత్మక శక్తిని క్రమశిక్షణ, సత్యము కృషుల ద్వారా పెంపొందించుకోవాలి.

ఇండియావంటి పెద్ద దేశంలో భేదాభిప్రాయాలూ సరిహద్దువివాదాలూ, భాషా ప్రాంతాలూ, ప్రాంతీయ విభేదాలూ ఉండడంలో ఆశ్చర్యంలేదు. ప్రపంచంలో మనదేశ జనాభా అంతజనాభాగల ఖండం లోనూ అయినా మనదేశంలోవున్న విభేధాలకంటె హెచ్చువిభేధాలే కనిపిస్తాయి. మనం జాగరీకజాతి అని పించుకోవాలంటే యీ విభేధాలను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకోవాలి. ఈ నెలారంభంలో మనలో చాలామంది తీసుకున్న జాతీయ సమైక్యతా ప్రమాణం దీనిని ధృవపరుస్తుంది.

మనం గడించిన అనుభవాన్నిబట్టి తప్పులు దిద్దుకుంటూ పురోగమించడం పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతి తత్వం అధికసంఖ్యాక వర్గాలకూ, అల్పసంఖ్యాక వర్గాలకూ కూడా అందులో హక్కులున్నాయి. ప్రజాస్వామిక పార్టీపద్ధతి మూలమ ఆమోదించినంతవరకూ. ఉత్తమవర్గాల సత్ఫలాలూ, తక్కువైన దేశశక్తియుతమైన పౌరులుగా పరిగణింపబడ్డారు. స్వేచ్ఛగానూ, అప్పుడప్పుడు తెలివితక్కువగానూ, మాట్లాడే హక్కు మనకూ వుండవచ్చు. కాని, ప్రజాస్వామ్య విరుద్ధంగా గానీ అనుత్పాదకరంగాగానీ వ్యవహరించే హక్కు మనకులేదు. ఆవేశంలో మనంచేసే పనులకు మనంపిగ్గుపడవలసివుంటుంది. ఎన్నికల ప్రచారోద్యమాలలోనూ శాసనసభలలోనూ, ప్రజాజీవనరంగంలోనూ మనం నెతకొల్పేఆదర్శానికి చాలా ప్రాముఖ్యంవుంది, ఏమంటే దానిప్రభావం దేశంలోని యువకులపై హెచ్చుగా ప్రసరిస్తుంది. అప్పుడప్పుడు యువకులు క్రమశిక్షణ వారహితంగా ప్రవర్తిస్తే, అందుకుమనం కూడా బాధ్యత వహించవలసి వుంటుంది.

ఉస్మానియా సెనేట్‌కు ఇద్దరి ఎన్నిక

హైదరాబాద్, అక్టోబర్ 28

శ్రీ కె. వి. నారాయణరెడ్డి, శ్రీ దేవులపల్లి రామానుజరావు ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్‌కు యెన్నుకోబడ్డారు. డా॥ ఎం. చెన్నారెడ్డి, శ్రీ పి. వి. నరసింహారావు మంత్రిపదవులు స్వీకరించినందున యేర్పడిన రెండు ఖాళీలకు వీరిద్దరితో పాటు శ్రీ యూనస్ పలింగూడ పోటీ చేశాడు. శ్రీ నారాయణరెడ్డికి 70, శ్రీ రామానుజరావుకు 61, శ్రీ పలింకు 80 ఓట్లు వచ్చాయి. మొదటి యిద్దరు యెన్నికైనట్లు ప్రకటించబడింది.

రాజకోట్, అక్టో 28

సౌరాష్ట్ర నూనె మరియు నూనె గింజల సంఘ సభ్యులు లడక్ నేపాసరిహద్దుల్లో పోరాడే సైనికులకై దీపావళి కానుకల పంపడానికి విరాళాలు సేకరిస్తున్నారు.

సరిహద్దు వివాదంపై క్రుశ్చేవ్ నాసర్ లేఖలు

సంప్రదింపులు లేక మధ్యవర్తిత్వాన్ని సూచిస్తూ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

ఇండియా - చైనా సరిహద్దు వివాదాన్ని సంప్రదింపులు లేక మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలన్న ఆకాంక్షను వ్యక్తంచేస్తూ సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ ప్రసిడెంట్ నాసర్ ప్రధాని నెహ్రూకు లేఖలు వ్రాశారు. గత రాత్రి ప్రధాని నెహ్రూ ఈ లేఖలకు సమాధానం పంపారు.

సోవియట్ రాయబారి పెండిట్రోవ్ ఈనెల 21 వ తేదీన ప్రధానిని కలసి క్రుశ్చేవ్ లేఖను అందజేశారు. అనాడే ఇండియా చైనాల మధ్య సరిహద్దు పోరాటం ప్రారంభమయింది.

మహోదాత్త పూర్వకమైన ఈ ప్రతిపాదనలు ఆహ్వానిస్తూ ప్రధాని నెహ్రూ ఒత్తిడి లేక బలప్రయోగపు బెదరింపులవల్ల భారత ప్రభుత్వం మధ్యవర్తిత్వం లేక సంప్రదింపులకు దిగబోదని, భారత భూభాగంపై చైనా జరిపిన దురాక్రమణ మొదలు అంతంకావాలని తమ సమాధానంలో స్పష్టం చేశారని తెలుస్తున్నది.

ఆత్మగౌరవంగల ఏ దేశంగూడా, స్వాతంత్ర్య ప్రియులైన ఏ ప్రజలు గూడా ఎట్టి పరిస్థితుల్లోనైనా దురాక్రమణకు తలఒగ్గరని తెలిపారట గూడా. సరిహద్దు వివాదంలో తటస్థదేశాల మధ్యవర్తిత్వాన్ని సూచిస్తూ నాసర్ వ్రాసిన లేఖను ప్రధాని నెహ్రూకు ఢిల్లీలోని ఈజిప్టు రాయబారి అందజేశారు. నాసర్ ఇట్టి లేఖనే చైనా ప్రధాని చౌఎన్‌లేకు వ్రాశారట.

రక్తాక్షరాలతో శపథం

ఆగ్రా, అక్టోబర్ 28

దేశరక్షణకై తమ ప్రాణాలత్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆగ్రా కళాశాల 28 మంది విద్యార్థులు తమరక్తంతో సంతకాలుచేసి ప్రధానినెహ్రూకు లేఖను వ్రాశారు.

ఈ విద్యార్థులు నిన్న పలు సమావేశాలు జరిపి చైనావారు దురాక్రమణ చర్యలు ఖండించారు.

టిబెట్‌లోకి గూడా మనసైన్యాలు పురోగమించాలి

డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా సూచన

అలహాబాద్, అక్టో 28

మన భూభాగం మండి చైనా సైన్యాలు తరిమివేయడంతోనే భారతదేశం తృప్తి పొందరాదని టిబెట్‌లోకి గూడా మనసైన్యాలు పురోగమించి చైనావాళ్లను అక్కడి నుండి తరివేయాలని సోషలిస్టువాయకుడు డా॥ రామ్ మనోహర్ లోహియా కోరాడు.

టిబెట్ ఎప్పుడూ చైనాలో భాగంగా లేదని టిబెట్ చైనాను ఒకప్పుడు పరిపాలించిందని పరిస్థితులుమారాయి కనుక భారతదేశం టిబెట్‌పై చైనా సార్వభౌమాధికారాన్ని గుర్తించడం మానివేసి టిబెట్‌ను స్వతంత్రదేశంగా ప్రకటించాలని తుళను అన్నాడు.

భారతదేశంలో సిబ్బందీ పరిస్థితి

న్యూఢిల్లీ, అక్టో 28

భారతదేశంలోని వివిధ సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య 1961 ఆఖరున 119.2 లక్షలు కాగా 1962 మార్చిలో అది 121.8 లక్షలకు పెరిగింది. అంటే ఆ నాలుగు నెలల కాలంలో సిబ్బంది పెరుగుదల 1.8 శాతం. దేశములోని 62,100 సంస్థలు పై సమాచారాన్ని అందజేశాయి.

ఆ సంస్థలలో 37,100 ప్రభుత్వరంగానికి చెందినవి. వాటిలో సిబ్బంది సంఖ్య 1.4 శాతం పెరిగింది. మిగిలిన సిబ్బంది 25, అంతకు మించిన సిబ్బందిగల 25,000 ప్రయివేటు సంస్థలకు చెందినవారు. ప్రయివేటు సంస్థలలోని సిబ్బంది సంఖ్య 2.4 శాతం పెరిగింది.

స్త్రీ సిబ్బందిసంఖ్య పబ్లిక్ రంగంలో మొత్తంలో 8.5 శాతంకాగా ప్రయివేటు రంగంలో 16.8 శాతం. మొత్తం మీద స్త్రీ సిబ్బందిసంఖ్య 4.4 పెరిగింది.

తృతీయ ప్రణాళిక తొలి సంవత్సరంలో ఉద్యోగ నియామకాలస్థాయి పబ్లిక్ ప్రయివేటు రంగాల విస్తరణ కార్యక్రమం దృష్ట్యా పెరిగింది. పబ్లిక్ రంగంలో దేశం మొత్తంమీద గల సిబ్బంది సంఖ్య 1961 మార్చి ఆఖరున 70.49 లక్షలుకాగా, 1962 మార్చి ఆఖరుకు 74.40 లక్షలకు పెరిగింది. అందులో కేంద్రప్రభుత్వం 4.6 శాతం, రాష్ట్రప్రభుత్వాలు 2.6 శాతం, కోపైప్రభుత్వ సంస్థలు 18, స్థానికసంస్థలు 7.8 శాతం.

జవుళి పరిశ్రమ, జనపనార పరిశ్రమ, ఇటుకలు, సిమెంటు, పరిశ్రమలవంటి వస్తుతయారీ పరిశ్రమలలో సిబ్బందీ సంఖ్య పెరిగింది. నిలువు ఇనుపనీళ్లు, సర్వేయర్లు, మెకానికలు ఇనుపనీళ్లు, గనులఇనుపనీళ్లు, సర్వేయర్లు, వైద్యులు, నర్సులు, మంత్రసానులు, అధ్యాపకులు, అకౌంటెంట్లు, టైపోగ్రాఫర్లు, ఫిట్టర్లు, యంత్రపు పనిముట్లు, ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్ల కొరత ఎక్కువగానే ఉన్నది.

23 వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్- (ఆం. ప్ర.)

1963 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు నిర్ణీత దరఖాస్తు ఫారములను రు. 1/- చెల్లించి ఎగ్జిబిషన్ కార్యాలయము, ముకరంజాహి రోడ్, హైదరాబాద్ నుండి పొంది ప్రత్యేక సీల్డుటెండర్లు పంపగోరుచున్నాము.

(1) తాత్కాలిక విద్యుత్ ఏర్పాట్లు (లైసెన్సు కంట్రాక్టర్లు మాత్రమే)
(2) తట్ట మరియు వెదురు తాత్కాలిక దుకాణముల నిర్మాణం.
(3) కంకరచేయుట.
(4) బిల్డింగ్, ఫర్నిచర్ నిర్వహణ.

టెండర్లు 31-10-1962 సా॥ 5-0 గం॥ వరకు అందజేయవలెను మరియు టెండర్లు అదేరోజు సా॥ 6-0 గం॥ తెరువబడును.

పరిశ్రమలలో నమూనాలపట్ల ఇతోధిక శ్రద్ధ

భారతీయ వ్యాపారస్తులకు సర్ గార్డన్ రస్సెల్ సలహా

మద్రాసు, అక్టోబర్ 28

ఇతర దేశాల పోటీకి తట్టుకుని ప్రపంచ మార్కెట్‌లో పరిశ్రమలతో నమూనాలను గురించి ఎక్కువ శ్రద్ధ వహించాలని లండన్‌లో నమూనాల కేంద్రం డైరెక్టరుగా పనిచేసిన సర్ గార్డన్ రస్సెల్ యీమధ్య ముద్రాసులో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. బ్రిటిష్ సమాచారశాఖ మద్రాస్ ప్రాంతీయాధికారి అక్టోబరు 16 న ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో "భారత దేశం చాలా గొప్పది. గురుతర సమస్యలనేకం ఎదుర్కొంటున్నది. చాలా రకాల వస్తువులు తయారవుతున్నవి ఈ దేశంలో" అన్నారు సర్ గార్డన్.

భారత ప్రభుత్వం ఆహ్వానంపై సర్ గార్డన్ ఈ దేశంలో పర్యటించుతున్నారు. మేలిరకం వస్తువులను తయారు చేయడంలో పారిశ్రామిక సమూహాలను రూపొందించే వారి ప్రాముఖ్యాన్ని వివరించుతూ ఇట్లా చెప్పారు. "ఇంజనీరు చేసే పనికి డిజైనర్ దోహదపడాలి. ఇంజనీరు యొక్క సాంకేతిక నైపుణ్యానికి డిజైనరు యొక్క కళాభిజ్ఞత- కళానృపిణోర్భేదాలి. తత్ఫలితంగా కన్నులకు ఇంపైన వస్తువులు తయారవుతవి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలో నైపుణ్యాలైనవర్లమ పూర్తిగా వినియోగించుకొనడం జరగడం లేదు. తమ కృషి ప్రయోజనమును పారిశ్రామికులకు పత్రచెప్పడంలోనే చాలా మంది డిజైనర్లు తమ శక్తిలో నూటికి 90 వంతులు వృథాచేస్తూంటారు. వారి శక్తిలో నూటికిపదివంతులుమాత్రమే సృజనాత్మక కృషికి వినియోగపడుతుంది. ఇంగ్లండ్‌లో డిజైన్ల కేంద్రం ప్రయోజనాలు అందరికి తెలుసు. అక్కడ తయారయ్యే వస్తువులు చాలా మంచివని గుర్తించారు.

"రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం రాయల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్సులో తయారయ్యే డిజైన్ పట్టభద్రులలో నూటికి 16గురు మాత్రమే పరిశ్రమలలో చేరేవారు. ఇప్పుడు నూటికి 90 మంది చేరుతున్నారు."

మద్రాస్, బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో నమూనాల కేంద్రాలను నెలకొల్పడంలో భారత ప్రభుత్వానికి సర్ గార్డన్ సలహాలు ఇస్తారు. లండన్‌లో ప్రణాళిక సౌకర్యంతో యీ నియామకం జరిగినది. బొంబాయ్, ఢిల్లీలకు వెళ్ళి వచ్చారు. మైసూరు, బొంబాయిలను కూడా చూచి భారత ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు.

డాక్టర్ వెలిదండ్ల హనుమంతరాయ వర్ధంతి

విజయవాడ, అక్టోబర్ 28

ప్రఖ్యాత సంఘసేవకుడు వాయకులు స్వర్గీయ డాక్టర్ వెలిదండ్ల హనుమంతరాయ వర్ధంతిసభ ఈ నెల 20వ స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ ఎస్.వి. శేషయ్య అధ్యక్షతన జరిగింది.

డాక్టర్ వెలిదండ్ల హనుమంతరావు జాతీయోద్యమంలోచేసిన సేవలను ప్రశంసిస్తూ డాక్టర్లు తెన్నేటి వెంకట శేషాచలపతిరావు, జంధ్యాల దక్షిణామూర్తి, రాగంటి సూర్యనారాయణ శ్రీయుతులు కాశీరపర్తి భావన్నారాయణ, శ్రీరాంభీమశంకరం ప్రభృతులు ప్రసంగించారు.

గ్రంథాలయ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు

ఈ సందర్భంలో డాక్టర్ హనుమంతరావుగారి స్మారక చిహ్నంగా వెలసిన హనుమంతరాయ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయవలసిందిగా పౌరులకు ప్రముఖులంతా విజ్ఞప్తి చేశారు.

ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి నిన్న వరంగల్ వెళ్ళారు. ఉప్పల్, హుజూరాబాద్, జమ్మికుంటలందు పర్యటించి యీ నెల 29 న వరంగల్‌కి తిరిగి వస్తారు.

బాంబేమార్బుల్ & టైల్స్ మార్ట్

వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు

ఈ క్రింది వాటిలో స్టాకిస్టులుగూడ

- మార్బుల్ (తెలుపు అండ్ రంగులవి)
- షాబాద్ రాళ్లు (కఱకైనవి మరియు మసుపైనవి)
- మొసైక్ అండ్ గ్లేజ్డ్ టైల్,
- రంగుల శిల్పములు

5-2-997 నిజాంపాహిరోడ్, హైదరాబాద్.

Saba.

శుభకృత్ సం॥ ఆశ్వయుజ బహుళదశమి
ఉ 8-41 పూ వ రా 12-28
ఉ వ 6-23 మొ॥ 8-14 వరకు
(శాలివాహనశకము: 2-9-1884)
24-10-1962 బుధవారము

"అనవద్యంకారము నిప్రాభవనమును విషయములం
దెల్ల దగులిమియును
మే లనఘా పరు నిందిం
చుట దను వర్ణించు
కొను టను చిత ము
లెయ్యెడలన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 అక్టోబర్ 1962
బుధ వారము

రేడియో సంగీత సమ్మేళనము

—[o]—

రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణగారు తొమ్మిదవ రేడియో సంగీత సమ్మేళనాన్ని రెండు రోజుల క్రిందట ఢిల్లీలో ప్రారంభించినారు. రేడియో సంగీత సమ్మేళనాన్ని ప్రారంభించుచు శ్రీ రాధాకృష్ణ ఉద్ఘాటించినట్లు సంగీతము లేనిదే జీవితములేదు. సంగీతము యొక్కప్రాశస్త్యమును రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ చక్కగా వివరించినారు. అఖిల భారత స్థాయిలో వివిధ కేంద్రాలలో ఆకాశవాణి వారు ప్రతి సంవత్సరము యేర్పాటు చేయుచున్న రేడియో సంగీత సమ్మేళనము ప్రాధాన్యతను గూర్చి ప్రత్యేకముగ విస్తరించి చెప్పవలసిన పనిలేదు. గడచిన సంవత్సరాలలో ఆకాశవాణివారు యేర్పాటు చేసిన ఎనిమిది రేడియో సంగీత సమ్మేళనాలు గణనీయమైన ఫలితాలను సాధించినవని చెప్పవచ్చును. ఈ సంవత్సరము రాష్ట్రపతి చే ప్రారంభించబడిన తొమ్మిదవ రేడియో సంగీత సమ్మేళనము కార్యక్రమాలను జాగ్రత్తగా గమనించినపుడు యీ సారి సమ్మేళనము గడచిన సమ్మేళనములకంటె బహువిధముల ప్రత్యేకతను కలిగియున్నదని తోచుచున్నది. ఈ సమ్మేళనములో హిందుస్థానీ, కర్ణాటక సంగీతములయందు అఖిలభారత ఖ్యాతి గాంచిన బడేగులామలీ ఖాన్, బిస్మిల్లాఖాన్, ద్వారం వెంకటస్వామి నాయుడు, యమ్. యల్. వసంత కుమారి ప్రభృత సంగీత నిధులు, నిష్ణాతులు పాల్గొనుచున్నారు. తొమ్మిదవ రేడియో సంగీత సమ్మేళనము శ్రోతలకు అత్యంతమైన శ్రవణానందమునుకలిగించగలదనుటలో యెంత మాత్రమును సందేహములేదు.

అయితే కేవలము వీనులకు విందొనర్చుటయే సంగీతము యొక్క పరమావధి కారాదు. కర్ణానందమును కలిగించుట కంటెను ఉన్నతమైన, ఉత్తమమైన సాంఘికప్రయోజనమును కూడ సంగీతము సాధించవలసి యుండును. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ రేడియోసమాచారశాఖామాత్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తొమ్మిదవ రేడియో సంగీత సమ్మేళనము ప్రారంభోత్సవ సందర్భమున కావించిన ఉపన్యాసములో నొక్కి నొక్కి చెప్పినారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సంగీతమునుండి ఆశించిన సాంఘిక ప్రయోజనము జాతీయ సమైక్యత. జాతీయ సమైక్యత కంటెను మించిన ఉత్కృష్ట ఆశయము సంగీతమునకు మరొకటి యుండజాలదు. శ్రీ గోపాలరెడ్డిగారు ఉత్తేజకరముగ ఉద్బోధించినట్లు భారత దేశములోని వివిధ భాగాలలో ఉన్న ప్రజల గతము, భవిష్యత్తు ఒకటేనని చాటిచెప్పి, భారతీయ సంస్కృతి రూపాలైన సంగీతము వంటి వాటి ద్వారా జాతీయసమైక్యతను సుదృఢము గావించుటలో ఆకాశవాణి గురుతరమైన పాత్రను నిర్వహించుచున్నది; ఇకముందు నిర్వహించవలసి యున్నది.

ఆకాశవాణి సంగీత సమ్మేళనములో వివిధ ప్రాంతాల కళాకారులు, సంగీత పరులు పాల్గొనుచున్నారు. శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పినట్లు వివిధప్రాంతాల గాయకులు కలసి, సంగీతములో ప్రయోగాలు చేసి నూతన రాగతరంగాలను సృష్టించ వచ్చును. త్యాగయ్య కీర్తనలను హిందీలోనికి అనువదించి కర్ణాటక సంగీత సుధను దేశములోని వారందరికీ పంచుటకు జరుగుచున్న ప్రయత్నము శ్లాఘనీయమైనది. హిందుస్థానీ తదితర భాషలలోని సంగీతకల్పనలనుగూడ యితర భారతీయ భాషలలోనికి అనువదించుట మంచిది. ఈనాడు అత్యవసరమైన జాతీయ సమైక్యత ఆకాశవాణి నిర్వహించు చున్న రేడియో సంగీత సమ్మేళనము వంటి కార్యక్రమాల ద్వారా పటిష్ఠము కాగలదని విశ్వసించుచున్నాము.

—...—

సాంకేతిక, వృత్తి విద్యా డిప్లొమాలు

న్యూఢిల్లీ, అక్టో 28

కేంద్ర ప్రభుత్వం శాలూకు పరిధ్రి నేటు ఉద్యోగాలు, సర్వీసులలోకి అభ్యర్థులను తీసుకునే విషయములో యీక్రింది సంస్థలు ఇచ్చే డిప్లొమాలను పరిగణించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. పశ్చిమ బెంగాలులోని బోర్డు ఆఫ్ అప్రెంటిస్ షిప్పు ట్రెయినింగు యిచ్చే మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు డిప్లొమా, ఖాంచరపారాలోని కాంచరపారా పాంకేతిక పాఠశాల, ఖర్గపూర్‌లోని అప్రెంటిస్ షిప్పు ట్రైనింగు స్కూలు, చిత్తరంజన్ రైలింజన్ల కార్మాగారం శాలూకు సాంకేతిక పాఠశాల.

నీళ్లలో క్లోరిన్ వాసన

హైదరాబాదు, అక్టో 28

నీటిలోను, అందువల్ల నీటి మొదలైన వాటిలోను క్లోరిన్ వాసన వస్తున్నదని నగరంలోని ప్రజలవద్ద నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. నీటిద్వారా వ్యాపించే కలరావంటి వ్యాధులను నిరోధించడానికై యీ వర్షాకాలం మొదటి నుంచి నీటిలో క్లోరిన్ ఎక్కువగా కలపబడుతున్నదని ఈ సందర్భముగా తెలియజేయడమవుతున్నది. కర్నూలు, విజయవాడ, మద్రాసు వంటి చోట్ల కలరా వున్నందున రాజధానికి ప్రతిరోజు అసంఖ్యాక ప్రజలు వస్తున్నందున యీ చర్య తీసుకోలేదని. నీరు పరిశోధించడానికి అవసరం పబ్లిక్ హెల్తు ప్రయోగశాలలకు పంపబడి పరీక్షింపబడుతూ ఎట్టి వోని కలిగించకుండా పరిశీలింపబడుతున్నది. ఈక్లోరిన్ భాగంవల్ల కడుపువ్యాధులు మొదలైనవి రాకుండా వుండేట్లుగానే నీటిలో కలపబడుతున్నదని ప్రజలకు తెలియజేయబడుతున్నది.

వరంగల్ ఇంజనీరింగు కళాశాల

వరంగల్, అక్టో 28

వరంగల్‌లోని ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాల మరియు హాస్టల్ భవనాలకు నవంబర్ 7వ తేదీన కేంద్ర మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ప్రారంభోత్సవం చేస్తారు.

నగరానికి మలయా ప్రధాని రాక

హైదరాబాద్, అక్టో 28

మలయా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ నేడు ఉదయం 11-45 గంటలకు యిచటికి వచ్చారు. ఈ రోజు సాయంత్రం 8 గంటలకు బాలాపూర్‌కి మలయా ప్రధాని మూడుగంటలు ముందుగానే యిచటికి చేరినందున బాలాపూర్ జనమంది యే ఆయనకు స్వాగతమీయగలిగారు.

మద్రాసునుండి 9-40 గంటలకు బయలుదేరినపుడు మీనంబాక్కం విమానాశ్రయంలో మద్రాస్ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ యం. భక్తవత్సలం, అధికారులు, అనధికార ప్రముఖులు వీడ్కోలిచ్చారు. శ్రీ భక్తవత్సలం ప్రధాని మద్రాసు పర్యటన దృశ్యాల ఆల్బమును బహూకరించారు కూడా.

మదురై ప్రయాణాన్ని రద్దుచేసుకున్నందున అబ్దుల్ రహమాన్ యిచటికి నిర్ణీత సమయానికి 8 గంటలు పూర్వమే రాగలిగారు.

మలయా ప్రధాని ఆయనభార్యకు బేగంపేట విమానాశ్రయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, శ్రీమతి సంజీవరెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు స్వాగతం చెప్పారు.

హైదరాబాదును దర్శించాలనియెంతో కాలంనుండి కలగుటున్నానని, జట్టికల నేడు నిజమైందని, మదురైని దర్శించనందుకు విచారంగా యుందని ఆయన విలేఖరులతో చెప్పారు.

విమానాశ్రయంలో సైనికవందనం స్వీకరించిన పిదప రాజభవన్ వెళ్లారు. శోభాయమానముగా అలంకరింపబడిన దారిపొడుగునా పలువురు స్వాగతం చెప్పారు.

—

దేశ సంరక్షణకు సమీక్షిత కృషి

ఉపాధ్యాయులకు రాష్ట్రటీచర్ల యూనియన్ కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టో 28

మనదేశ సరిహద్దుల నుంచి చైనా దురాక్రమణ దారులను వెళ్లగొట్టుటలో ప్రభుత్వానికి ఆంధ్ర ప్రదేశ్‌లోని ఉపాధ్యాయులే పెద్ద మంది ఉపాధ్యాయులు అండగా నిలుస్తారని పేర్కొంటూ రాష్ట్రటీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరావుతో ఒక ప్రకటనచేశారు.

మాతృదేశాన్ని రక్షించుటకయి జరిగే కృషిలో పరోక్షముగా పాల్గొనుటకు వీలుగా సమైక్యదృక్పథ మలవరచుకొని ఒక దళంగా రూపొందవలసిందని ప్రయిమరీ సెకండరీ యూనివర్సిటీ స్థాయిలలోపనిచేయు 20వేలమంది ఉపాధ్యాయులకు శ్రీ శోటతమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆలిండియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుని ప్రకటన

నేఫా లడక్ సరిహద్దులలోను, తదితర సరిహద్దు ప్రాంతాలలోను వచ్చిన కాల్పరిణామాలు మనకందుకు తెలియచేయాయని యిచ్చట దేశభద్రత విషయంలో నిర్వహించవలసిన బాధ్యతలను మనకు గుర్తుచేస్తున్నాయని ఆలిండియా మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా॥ రంగాచార్యులు పేర్కొన్నారు.

దేశ సరిహద్దుల విషయములో తలెత్తిన సంఘర్షణలో మనము విజయాన్ని సాధించగలమని మనహక్కు న్యాయమయినదని తాము విశ్వసిస్తున్నామన్నారాయన.

విజయాన్ని సాధించుటకు వ్యక్తిగత విభేదాలను విస్మరించి ప్రభుత్వానికి, రక్షణ దళాలకు అండగా నిలవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దేశములో ప్రస్తుతం యేర్పడ్డ పరిస్థితులదృష్ట్యా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పై జాతీయ వైద్యసంస్థ కృషిలో వైద్యవృత్తి పరులందరూ పాల్గొని నిజాయితీతో వారికర్తవ్యాన్ని నిర్వహించగలరని భారతప్రభుత్వానికి ప్రధాని శ్రీ నెహ్రూకు తమ సంస్థ తరపున హామీ యిస్తున్నామన్నారాయన.

రష్యాకు భారత రాయబారి

శ్రీ టి. ఎన్. కౌల్ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

ఇటీవలివరకూ లండన్‌లో భారత డిప్యూటీ హైకమీషనర్‌గా పనిచేసిన శ్రీ త్రిలోకీనాథ్ కౌల్ సోవియట్ రష్యాలో భారత రాయబారిగా నియమితులయ్యారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఆయన యీ కొత్త పదవిని త్వరలో స్వీకరిస్తారు.

చైనాకు సమితి నిబంధనావళిపట్ల గౌరవంలేదు

భారతదేశంపై దురాక్రమణకు బూనుటే అందుకు నిదర్శనం: అమెరికా

న్యూయార్క్, అక్టో 28

భారత సరిహద్దు పాడుగునా కమ్యూనిస్టు చైనా అధిక దురాక్రమణకు బూనుటవల్ల దానికి ఐక్యరాజ్యసమితి నిబంధనావళిపట్ల గౌరవంలేదని తేలిందని అమెరికా నిన్న సర్వప్రతినిధి సమావేశములో తెలిపింది.

సమితి చైనాసభ్యత్వ చర్చ వాయిదా వేయించుటతో పెకింగు శాంతిశాముకదేశమని భావించుటకు వీలుండాయని అమెరికా ప్రతినిధి అడిగాడు.

కొమింటాంగ్ చైనా సభ్యత్వాన్ని రద్దుపరచి దానిస్థానే కమ్యూనిస్టు చైనాకు సమితిలో సభ్యత్వం కల్పించాలని రష్యాచేసిన ప్రతిపాదనపై నిన్న సాధారణచర్చ ప్రారంభమైంది. రష్యా ప్రతిపాదనకు కొమింటాంగ్ ప్రతినిధి సమాధానమీయబూనగా రష్యాకూటమి ప్రతినిధులంతా వాకౌట్ జరిపారు.

ఉగాండా సభ్యత్వం

సంయుక్త అరబ్ రిపబ్లిక్. 16 శాంతి స్వేచ్ఛదేశాలు, సోమాలియా సంయుక్తంగా యుగాండాకు సంపూర్ణ సభ్యత్వమియాలని కోరుతూ తయారుచేసిన తీర్మానం నిన్న యిచట ప్రచురించబడింది. ఉగాండాను సమితిలో చేర్చుకోవాలని భద్రతామండలి అక్టోబర్ 15న చేసిన సిఫార్సుపై యెల్లుండి సర్వప్రతినిధి సమావేశం నిర్ణయం తీసుకోనున్నది.

—...—

దాడి జరుగకముందే జరిగినట్లు ప్రచారం

చైనా పంపిన నిరసన పత్రమే అందుకు నిదర్శనం

న్యూఢిల్లీ, అక్టో 28

మాక్ మోహన్ రేఖకు దక్షిణాన థోలా చౌకీ ప్రాంతంలో అక్టోబర్ 20 వ తేదీన ఉదయం భారతీయ సైనికులపై భారీయెత్తునదాడులారంభించినట్లు చైనా ప్రభుత్వం అక్టోబర్ 21న భారతప్రభుత్వాని కందజేసిన నిరసన పత్రంలో స్వయముగా గుర్తుచేసింది.

అక్టోబర్ 21 న పెకింగ్ లోని భారత రాయబారికందజేసిన యీ పత్రం మొన్న రాత్రి యిచట విదేశీ వ్యవహారాల మంత్రిత్వానికి చేరిందని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

"పెకింగ్ కాలమానం ప్రకారము అక్టోబర్ 20 న ఉదయం 7 గంటలకు (భారత కాలమానం ఉ. 4-30) భారతీయ సైనికులు చైనా సరిహద్దురక్షణ దళాలపై దాడిజరిపినట్లు అనేకప్రదేశాలలో యీ పత్రం తంలో తెలుపబడింది. పెకింగ్ వార్తపై ఆధారపడి 4-30 గంటలకు ముందే బి.బి.సి. ఒకవార్తను ప్రసారంచేస్తూ భారతదేశం దాడులారంభించినట్లు తెలిపింది. అంటే యీవార్త బి.బి.సి. కి అంతకు ముందే అందియుండాలి. అంటే దాడిజరుగకముందే దాడిజరిగినట్లు పెకింగ్‌నుండి బి.బి.సి.కి వార్త పంపబడిందని దీనివల్ల బుజువగుచున్నది. మరో విషయం భారతీయ చౌకీలపై ఉదయం 6 గంటల వరకు చైనీయులు దాడి యే జరుపలేదు. దీనివల్ల చైనీయులుదాడిని వుద్దేశించారనియేగాక అబద్ధపు ప్రచారాన్ని గూడా సాగించారని తేలుతుంది" అనిఆయన తెలిపాడు.

వైద్య విద్యకు రాక్‌ఫెల్లర్ సంస్థ సహాయం

న్యూఢిల్లీ, అక్టో 24

అఖిలభారత వైద్య సంస్థకుచెందిన ముగ్గురు ప్రొఫెసర్ల సమిష్టి విద్యాపర్యటనకు రాక్‌ఫెల్లర్ ధర్మసంస్థ భారత ప్రభుత్వఆమోదంతో ప్రత్యేక సౌకర్యం కల్పించింది. ఆ ముగ్గురు ప్రొఫెసర్లు యూరప్, యునైటెడ్ కింగ్‌డమ్, ఉత్తర అమెరికాలలోపర్యటించి అక్కడి వైద్య విద్యాసంస్థలను దర్శించి అనుభవం గడిస్తారు. ఈపర్యటనకు 15,800 డాలర్లను ఆ సంస్థ మంజూరు చేసింది.

"లేడీ చాటర్లీస్" వివాదంలో సుప్రీంకోర్టుకు అపీల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

లేడీ చాటర్లీస్ గ్రంథం ప్రతులను విక్రయిస్తున్నందుకు బొంబాయి హైకోర్టు విధించిన శిక్షపై అపీల్ చేసుకోనడానికి హ్యాండ్ బుక్ స్టాల్ బొంబాయి యజమానులకు సుప్రీంకోర్టు నేడు ప్రత్యేకఅనుమతిఇచ్చింది.

—

ఆర్థికశాఖా మంత్రి శ్రీ కానుభాయ్నందరెడ్డి యీ నెల 26 వ తేదీ ఉదయం ఆరుగంటలకు ఉష్మాసాగరుకు బయలుదేరివెళ్ళి పొరంగా బాదుకు అజంతా, ఎల్లోరా గుహలు, షిర్డీ, నాందేడ్‌లలో కూడా పర్యటించి 28 వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

భారత సరిహద్దుపై చైనా అనుసరిస్తున్న చర్యలు

విచారణీయమైనవని పశ్చిమ జర్మనీ ప్రకటన

బాన్, అక్టో 28

భారత-చైనా సరిహద్దుపై చైనా తనలోక్కెలను సాధించుటకు హింసాత్మక చర్యకు దిగుట అమానుషమని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం విచారము ప్రకటించింది. అంతర్జాతీయ సమస్యల పరిష్కారార్థం హింసాత్మకచర్యలను తన ప్రభుత్వం నిరసిస్తుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

చైనా దాడులను భారతదేశము హింసాత్మకముగానే యెందుకు యెదిరించాల్సివచ్చిందో పశ్చిమజర్మనీ ప్రభుత్వం గ్రహించింది. అయినా సరిహద్దు వివాదాన్ని శాంతియుతముగా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నదని ఆయన చెప్పారు.

—

విమానయాన సంస్థల సలహా సంఘాలు

భారత ప్రభుత్వంచే పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, అక్టో 28

ఎయిర్ ఇండియా కార్పొరేషన్, ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషనుల సలహాసంఘాలను భారత ప్రభుత్వము పునర్నిర్మించింది.

ఎయిర్ ఇండియా కార్పొరేషను సలహాసంఘంఅధ్యక్షులు ఎయిర్ ఇండియా కార్పొరేషనుజనరల్ మేనేజరు, ఈ సంఘంకార్యదర్శిగా ఈ కార్పొరేషను కార్యదర్శిగా వ్యవహరిస్తారు. అదే విధముగా ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషను సలహా సంఘం అధ్యక్షులుగా ఈ కార్పొరేషను జనరల్ మేనేజరు ఈ సంఘము కార్యదర్శిగా ఈ కార్పొరేషను కార్యదర్శి నియమితు లయ్యారు.

ఈ సంఘాలలోని అనధికారపథ్యుల పదవీకాలపరిమితి కేంద్ర ప్రభుత్వము ముందుగా రద్దుచేస్తే తప్ప సామాన్యముగా రెండుసంవత్సరాలపాటు ఉంటుంది.

—...

సినిమెటోగ్రఫీ

ఉత్తమ విద్యార్థికిబంగారుపతకం

న్యూఢిల్లీ, అక్టో 28

కలకత్తాకుచెందిన శ్రీ కాలి ఎన్. దాస్‌గుప్తా, ఆయన సోదరుడు శ్రీ. కే. ఎన్. (బులు) దాస్‌గుప్తా జ్ఞాపకార్థం పూనాలోని (ఫిల్ము ఇన్‌స్టిట్యూట్) భారతఫిల్ము సంస్థతో పనిచేసే సినిమెటోగ్రఫీలో ప్రతిపదుడాదిప్లొమాపరీక్షలో ఉత్తమ అభ్యర్థిగా ఎన్నికఅయ్యే విద్యార్థికి ఒక బంగారుపతకం బహూకరించడానికి తలపెట్టారు. ఈ పతకము రేడియో సమాచార మంత్రిత్వశాఖ ఆమోదం లభించింది. ఈ పతకము మొట్టమొదటిసారిగా 1964 లో బహూకరించబడుతుంది. అప్పటికి ఈ సంస్థలో మొదటిబ్యాచుకు శిక్షణ పూర్తి అవుతుంది. ఇందుకు సంబంధించిన ఇతర వివరాలు రూపొందించబడుతున్నాయి.

—

సరిహద్దు వివాద పరిష్కారానికి మధ్యవర్తిత్వం

లిబేరియా అధ్యక్షుని ప్రతిపాదనపై ఆఫ్రేషియా దేశాల ఆసక్తి

న్యూయార్కు, అక్టో 28

భారత-చైనాసరిహద్దు వివాద పరిష్కారానికి ఆఫ్రేషియా దేశాలు మధ్యవర్తిత్వంవహించాలని లిబేరియా అధ్యక్షుడు టుబ్‌మన్ చేసిన ప్రతిపాదన పట్ల ఆఫ్రేషియాదేశాలు ఆసక్తి కనబరుస్తున్నవి. కాని చైనా ప్రతినిధి సమితిలో లేనందున, భారతదేశము అసక్తిచూపనందున ప్రస్తుతానికి ఆఫ్రేషియా దేశాల సమావేశాన్నేర్పాటు చేయు ప్రతిపాదన యేదీ కనిపించుట లేదు. చైనీయులు దురాక్రమణ జరిపినందున ప్రస్తుతం చర్చలకు దిగేదలేదని చైనాప్రతినిధి సభ్యదేశము కానందున యీ ప్రతిపాదనవల్ల ఫలితము వుండేదేమీ లేదని భారతదేశం అభిప్రాయపడుచున్నది.

—..

మేయర్ గదిముందు నగర కార్పొరేటర్ నిరాహారదీక్ష

హైదరాబాద్, అక్టో 28

నగర మున్సిపల్ కార్పొరేషన్‌లోని యేకైక సోషలిస్టు సభ్యుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామి మేయర్ చేంబర్ ముందు ఈనెల 23 న నిరాహారదీక్ష పూనారు. ఆయన దీక్షను మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభించి అదేరోజు సాయంత్రానికి దానిని విరమించారు. కార్పొరేషన్‌కు సంబంధించిన యింజనీరింగ్ సెక్షన్‌లో పనులు సక్రమంలో జరగటంలేదని మేయర్ దృష్టిలో పెట్టుటకై కాని చర్యకు పూనుకొన్నట్లు శ్రీ దేవేంద్రపురి గోస్వామి తన నోటీసులో పేర్కొన్నారు.

అమెరికా నాయకులు ప్రజల చేతి తోలుబొమ్మలు

అణ్వస్త్ర పరీక్షలపట్ల వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని మార్చాలి: రాజగోపాలాచారి

బొంబాయి, అక్టోబర్ 28

అణ్వస్త్ర పరీక్షల నాపుటపట్ల అమెరికా ప్రజల సానుభూతిని పొందుటకు గాంధీ శాంతి సంఘం అమెరికా ప్రజాభిప్రాయంలో మార్పునకు యెడతెగనికృషి చేయాలని బ్రిటన్, అమెరికాలందు పర్యటించి నిన్న ఇచటికి తిరిగివచ్చిన గాంధీ శాంతి సంఘం అధ్యక్షుడు శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు.

గాంధీ స్మారకనిధి ఆధ్వర్యమున గత సాయంత్రము యిచట ఏర్పాటు చేయబడిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అమెరికా అణ్వస్త్ర పరీక్షల నాపుట కిష్టపడకుండుటకు ప్రముఖ కారణం ప్రజాభిప్రాయమేనని ఆయన అన్నారు. అమెరికా నాయకులు ప్రజలచేతి తోలుబొమ్మలు. అమెరికా ప్రజలకు కెన్నెడీపై నమ్మకంలేదు. అణ్వస్త్రపరీక్షలకు అమెరికా ప్రజల్లో వ్యతిరేకభావం కలిగించుటలో శాంతిసంఘం కొంత విజయం సాధించిందిఅని ఆయనచెప్పారు.

అమెరికన్‌లు, రష్యావారు యెంతయినా వాదపడవచ్చు కాని వాతావరణాన్ని కలుషితంచేసి తమ వివాదంలో భాగస్వాములు కాని యితరులకు హానికలిగించుట సమంజసము కాదను శాంతిసంఘం వాదనను అమెరికన్‌లు, తెలుసుకోగలరని శ్రీ రాజగోపాలాచారి చెప్పారు. నైతిక విలువల ద్వారా అమెరికన్‌లను మేము మెప్పించగలిగాము. కాని రష్యాలో అలా మెప్పించగలిగియుండేవారమా యను అనుమానముందని ఆయన అన్నారు. రష్యా అమెరికాలు అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి అంగీకరించవచ్చు, అందుకు బ్రిటన్‌గూడ తోడ్పడుతుందని శ్రీ రాజగోపాలాచారి ఆశాభావం వెలిబుచ్చారు.

చైనా అణుబాంబును తయారు చేయగలదను వార్తపై భారత దేశం భయపడాల్సిన అవసరంలేదని, చైనా రష్యా సహాయంలేనిదే యేమీ చేయలేదని, యీ విషయములో రష్యా సహాయపడేది శూన్యమని. మనకిపుడు చైనాతో ఒక సమస్య యేర్పడిందని అయినా దాన్నిగూర్చి యిపుడు మాట్లాడుడ సబబుకాదని ఆయన అన్నారు.

—

సైనికుల కరువుభృతి హెచ్చింపు

1961 నవంబర్ నుండి అమలుకు ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టో 28

ఆఫీసర్ హోదాకన్న తక్కువ హోదా గలిగి రు. 400కు తక్కువ వేతనం పొందుచున్న సైనికులకు 1 నవంబర్ 1961 నుండి కరువుభృతిని అదనముగా యిచ్చుటకు భారత ప్రభుత్వం నిర్ణయించింది.

రు. 150 లోపు వేతనము గల వారికి రు. 10, రు. 151నుండి రు. 300 వేతనముగల వారికి రు. 20, రు. 301 నుండి రు. 599 వరకు వేతనముగల వారికి 1 నుండి 19 రూపాయలవరకు అదనముగా కరువుభృతి లభిస్తుంది.

—

క్యూబా వెళ్ళునౌకలసోద

ఆయుధాల చేరవేతనరికట్టుటకు అమెరికా చర్య

వాషింగ్‌టన్, అక్టో 28

క్యూబాకు ఆయుధాలు చేరవేయుట నరికట్టేందుకు అవసరమయితే రష్యా నౌకలను ముంచివేయుటకు సిద్ధంగాయున్నామని గతరాత్రి అమెరికా రక్షణశాఖప్రతినిధి తెలిపాడు.

"క్యూబాకైపు వెళ్లు అన్ని నౌకలను నిలిపివేయాలనియుటకు అమెరికా తలపెట్టింది. అవసరమయితే బలప్రయోగానికి గూడా వెనుదీయదు. ఇది ఇలా యుండగా అమెరికా పేనలన్నీ సంసిద్ధంగా నుంచబడ్డాయి" అని ఆయన చెప్పారు.

రష్యా కూటమికి చెందిన పెక్కు నౌకలు క్యూబాకు వెళ్ళుతూ ప్రస్తుతము అట్లాంటిక్ సముద్రములో నున్నవి. అవి ఆయుధాలను కలిగియున్నదీ లేనిదీ తెలియదు. కనుక వాటి సోదాచేయాలని మేము ఉద్దేశించాంఅని ఆయనప్రకటించాడు.

—

హాంగ్ కాంగ్‌లోని భారతజాతీయుల రిజిస్ట్రేషన్

హాంగ్ కాంగ్, అక్టో 28

హాంగ్ కాంగ్‌లో భారత జాతీయులెంతమంది ఉన్నదీ రిజిస్టరు చేసుకోవడానికి ఇండియన్ కమిషన్ పోర్టు పారములు పంపింది. ఇక్కడి భారతీయుల లెక్కలు సేకరించుటకుండ టానికి చైనా భారత సరిహద్దు పోరాటానికు ఎట్టి సంబంధంలేదని కమిషనర్ పి. యస

ప్రకటన

హైదరాబాద్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ 1962 మే లో జరిగిన స్కూల్ స్టూడెంట్ మిడిల్ సర్టిఫికెట్ ఎ. ఎస్. ఎ. ఇ. పరీక్షలకు శిక్షణ నిస్తున్నది. తరగతులు బాగా నడుపబడుచున్నవి మరియు కొత్త తరగతులలో షుమారు వంద మంది విద్యార్థులు గలరు. హైదరాబాద్ టెక్నికల్ స్కూల్ స్టూడెంట్ మిడిల్ మరియు ఎ. ఎస్. ఎ. ఇ. ప్రాక్టికల్ తరగతుల ఏర్పాట్లు చేయబడి యున్నవి. 1963 నవంబర్ ఆఖరు వెనుకకు శిక్షణ తరగతులు తెరచుటకు ముందు ప్రవేశాలు గలవు. తగినంత సమాధానము తప్పేవిడల ఎ. ఎస్. ఎ. ఇ. మరియు స్కూల్ స్టూడెంట్ మిడిల్ తరగతుల ఏర్పాటు చేయదలచి యున్నాము. నిబంధనలు షరతులు కలిగిన ప్రాస్పెక్టస్ కాపీలతో దరఖాస్తు ఫారములు రు. 1-28 న. పై. చెల్లించి ఇన్‌స్టిట్యూటు నుండి పొందవచ్చును.

దరఖాస్తులు 2-11-62 నుండి 10-11-62 వరకు మీముఖాముఖిగా అందజేయవలెను. చెప్పబడిన ప్రకారం తగినన మార్కులు వచ్చేయెడల తరగతులు 15-11-62 నుండి ప్రారంభించబడును.

ఇతర వివరములు ఇన్‌స్టిట్యూటు కార్యాలయము నుండి పొందవచ్చును.

డైరెక్టర్:
